## ఐపీఓ యోచనలో ఇండోసోల్




షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌కు చెందిన అనుబంధ సంస్థ ఇండోసోల్ సోలార్ ప్రయివేటు లిమిటెడ్ వచ్చే ఆర్థిక సంవత్సరం 2026-27లో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు వచ్చే యోచనలో ఉన్నట్టు వెల్లడించింది. ఆంధ్రప్రదే శ్‌లో కొనసాగుతున్న 1 గిగావాట్ ఉత్పత్తి లైన్ ప్రారంభమైన తర్వాత పబ్లిక్ ఇష్యూకు వెళ్లనున్నట్లు ప్రకటించింది. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ సీఎండీ ఎన్ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) స్కీమ్ కింద ఇండోసోల్ సోలార్ గుర్తింపు పొందిందని తెలిపారు. రెండు విడతలలో మొత్తం రూ.5,175 కోట్ల ప్రోత్సాహకాలను అందుకున్నట్టు వెల్లడించారు. ఇండోసోల్, క్వార్ట్జ్ నుండి సోలార్ పివి మాడ్యూల్స్ వరకు పూర్తి సమగ్ర గిగా స్కేల్ సోలార్ పివి తయారీ సౌకర్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారా భారతదేశ సోలార్ రంగంలో ప్రముఖ కంపెనీగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ సమగ్ర తయారీ విధానం సోలార్ ప్యానెల్ ఉత్పత్తి ప్రక్రియలోని అన్ని దశలను కవర్ చేస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఇది తమ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు దేశీయ సోలార్ ఉత్పత్తి సామర్థ్యాన్ని బలోపేతం చేయనుందని తెలిపింది.


www.asthram.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి

# అస్త్రం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 8 ఆగస్టు 2025

హైదరాబాద్

సంపుటి : 1 సంచిక : 11 పేజీలు : 08 వెల:2/-


## భారత్ ఎప్పుడూ రాజీపడబోదు



- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ
- వెనక్కు తగ్గేదే లే.. ట్రంప్‌కు మోదీ స్ట్రాంగ్ కౌంటర్..
- రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని
- 'మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు
- మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం
- అదే మా ప్రధాన లక్ష్యం
- రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు.

# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది

- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారు
- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరం
- ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉంది
- రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారు
- బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోంది
- రిజర్వేషన్లపై కిషన్ రెడ్డి చట్టం చదవాలి..
- మా ఆఖరి పోరాటం పూర్తి చేశాం..
- ఇక నిర్ణయం కేంద్రానిదే: సీఎం రేవంత్ రెడ్డి




ఢిల్లీ

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. నిన్న జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. అయితే నిన్న మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెం ట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై - మిగతా3లో



# అందరి లెక్కలు సరి చేస్తాం..

హైదరాబాద్

రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో రెండేండ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం.. అందరి లెక్కలు సరి చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. పరిగి నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉండే కలెక్టర్లు, పోలీసు అధికారులకు ఒక్కటే చెబుతున్నా. పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. ఖైరతాబాద్‌లో మొన్న రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ కలిసి చిలుక పలుకులు మాట్లాడుతున్నారు. కాంగ్రెసోళ్లు మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు. ఎక్కువ సమయం లేదు. మరో రెండున్నరేండ్లలో మళ్లీ మేమే వస్తాం. ఎవరైతే ఎగిరెగిరి పడుతున్నారో.. రేవంత్ రెడ్డి కంటే ఎక్స్‌ట్రాలు చేసే వారందరి పేర్లు - మిగతా3లో

## మా వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయ్



- ఓట్ చోరీపై రాహుల్ గాంధీ
- ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్లు చూపించారు
- కొన్ని ఓటర్ ఐడీ కార్డ్‌లలో ఇంటి నెంబర్ జీరో ఉంది
- నాలుగు పోలింగ్ బూత్‌లలో ఒకరి పేరు ఎలా వస్తుంది
- ఎన్నికల ఎలక్షన్ డేటాను ఈసీ మాకు ఎందుకు ఇవ్వడం లేదు
- మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో అక్రమాలు
- ఎగ్జిట్‌పోల్స్‌కు, ఎన్నికల ఫలితాలకు చాలా తేడా ఉంది
- బీజేపీ కోసం ఈసీ ఓట్లను దొంగిలించింది
- మహారాష్ట్ర ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడింది

# రాహుల్ గాంధీ ఆరోపణలు.. ప్రమాణం చేసి ఫిర్యాదు చేయాలి

- కర్ణాటకలో ఓట్ల దొంగతనం జరిగిందన్న రాహుల్ గాంధీ
- మహదేవపుర నియోజకవర్గంలో భారీగా అవకతవకలని ఆరోపణ
- ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత ఎన్నికల సంఘం
- ప్రమాణం చేసి ఫిర్యాదు చేయాలంటూ రాహుల్‌కు సవాల్
- రాహుల్ వ్యాఖ్యలను తప్పుబట్టిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు
- రాజ్యాంగ సంస్థలను కించపరచడమే కాంగ్రెస్ పనన్న విమర్శ

2లో..







## ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఈసీ నోటిఫికేషన్ జారీ

- రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్
- నామినేషన్ల ఉపసంహరణకు ఆగస్టు 25 చివరి తేదీ
- జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఎన్నిక తప్పనిసరి
- ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు



# కుల వృత్తులను కాపాడేందుకు కేంద్రం ప్రయత్నిస్తుంది

- కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది
- కేంద్ర పథకాలను అర్హులైన కుల వృత్తులు చేస్తున్న ప్రజలకు చేరేలా బీజేపీ శ్రేణులు కృషి చేయాలన్నారు.
- కుల వృత్తులన్నీ వెనుకబడిన కులాలకు చెందినవే
- రామగుండంలో బీజేపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు పర్యటన..

## చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా కృషి

- చేనేత దినోత్సవం సందర్భంగా పిపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల
- చేనేత వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 కు పైగా స్టాల్స్ ను ప్రారంభించి, పరిశీలించిన మంత్రి తుమ్మల
- 7 ఆగస్టు నుండి 17 ఆగస్టు వరకు కొనసాగనున్న చేనేత వస్త్ర ఎగ్జిబిషన్
- కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డ్ లకు ఎన్నికైన వారిని సత్కరించిన మంత్రి తుమ్మల



హైదరాబాద్

దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రానిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో - మిగతా3లో




## హైదరాబాద్‌లో భారీ వర్షం

- ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక విజ్ఞప్తి
- హైదరాబాద్‌లో భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని నగర ప్రజలకు విజ్ఞప్తి
- అర్ధరాత్రి వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వెల్లడి
- లోతట్టు ప్రాంతాల్లో తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం
- రాష్ట్రంలోని పలు జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచన
- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు స్పష్టం

# ఆర్టీఏ కార్యాలయాల్లో ఆమ్యామ్యాలు

- పైసలు ఉంటే ఏ పనైనా అయిపోతుంది!
- మామూళ్లకు అడ్డాగా మారుతున్న ఆర్టీవో కార్యాలయాలు
- పైసా లేనిదే పని కాదు అన్న మాదిరిగా వ్యవహారం
- తరచూ ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్న సిబ్బంది



హైదరాబాద్

పెద్దపల్లి ఆర్టీవో కార్యాలయంలో జూన్ 26న ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ప్రత్యేకంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వాహనదారుల నుంచి ఇక్కడి సిబ్బంది డబ్బులు గుంజుతున్నా రనే ఆరోపణలతో సోదారు జరిపారు. రికార్డుల్లో లేని రూ.60,450లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు ఏజెంట్లను పట్టుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 14న ఇదే పెద్దపల్లి ఆర్టీఏ కార్యాలయం బిల్డింగ్‌పైకి ఎక్కి ఓ లారీ డ్రైవర్ విద్యుత్తు తీగలను పట్టుకొని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. నెలకు ఒక్కో లారీకి రూ.8వేలు అడుగుతున్నారని వాపోయాడు. 29 మే 2024న కరీంనగర్ ఆర్టీవో కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ఇక్కడి సిబ్బందిపై ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదులతో ఈ తనిఖీలు చేపట్టారు. - మిగతా3లో

# ఆర్టీఏ కార్యాలయాల్లో ఆమ్యామ్యాలు

-మొదటిపేజీ తరువాయి

మామూళ్లకు అడ్డాగా ఇక్కడి కార్యాలయం మారిందనే ఆరోపణలున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ వాహన తనిఖీ అధికారి వాహనదారులను ఆపి గూగుల్‌పే ద్వారా డబ్బులు వసూలు చేశారనే ఫిర్యాదుతో అతన్ని బదిలీ చేశారు. గతంలోనూ ఇక్కడ పనిచేసిన కొందరు సిబ్బందిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టీఏ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారాయి. ముఖ్యంగా వీటి వద్ద దళారులు అడ్డా వేసి దర్జాగా ప్రతిరోజు మామూళ్లను దండుకుంటున్నారు. వాహన రిజిస్ట్రేషన్ మొదలు ప్రతి పత్రానికి ఇక్కడ మామూలు చెల్లించుకోవాల్సిందే. పేరుకే ఆన్‌లైన్ విధానం. అంతా నడిపించేది మాత్రం ఏజెంట్ల రూపంలో ఉన్న దళారులు. వారి కనుసన్నల్లోనే అధికారులు పని చేస్తున్నారు. నేరుగా వెళ్లిన వారిక ఏదో ఒక కారణం చెప్పి తిరకాసు పెడతారు.

**వాహనాలు విడిపించేందుకు పైరవీలు**

ప్రతి కార్యాలయం వద్ద దాదాపుగా 40-60 మంది ఏజెంట్లు ఉంటారు. ఈ కార్యాలయాల్లో వచ్చే లంచాలపైనే ఆధారపడుతూ రోజుకు ఒక్కో ఏజెంట్ ఆర్టీఏ కార్యాలయంలోని అటెండర్ మొదలు ఉన్నతాధికారి వరకు రోజంతా జరిగిన దస్త్రాల లావాదేవీలు, రిజిస్ట్రేషన్? ఆధారంగా వచ్చిన వసూళ్లను లెక్కించి వాటిని వాటాలుగా చేసి పంచుకుంటారు. ఇక పట్టుబటిన వాహనాన్ని విడిపించేందుకు కొందరు పైరవీలు చేసి వేల రూపాయలను వసూలు చేసి అధికారులకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారు. అనిశా అధికారులు చేపడుతున్న సోదాల్లోనూ కేవలం రికార్డులను మాత్రమే పరిశీలిస్తున్నారు. ప్రతీది ఆన్‌లైన్ విధానం అవడం వల్ల రికార్డులంతా పక్కాగానే ఉంటాయి. కానీ అసలు సిబ్బంది పనితీరుతోపాటు వారి చేతివాటాలను గమనించాలి. అక్కడికి వచ్చిన వాహనదారులను బహిరంగంగా విచారిస్తేనే ఎన్నో విషయాలు బయటకు వస్తాయి. అదే కాకుండా అక్కడికి వచ్చిన వారిలో దళారులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. వారి వెనుక ఎవరున్నారో తెలుసుకోవాలి.

**అలా చేస్తే ఆధారాలు దొరకడం కష్టం**

వాహనాలను తనిఖీ చేసే తీరు డ్రైవింగ్ ట్రాక్ వద్ద చేపట్టే ట్రైనింగ్, లెర్నింగ్ లైసెన్స్ సమయంలో పరీక్షల నిర్వహణ మొదలగు అన్నీ అంశాలను పక్కాగా పర్యవేక్షించాలి. అవేవి జరపకుండా కేవలం రికార్డులు పరిశీలించడం వల్ల అవినీతికి సంబంధించిన ఆధారాలు దొరకడం చాలా కష్టం. తాజాగా జగిత్యాలలో కూడా పట్టుకున్న జేసీబీ వాహనాన్ని ఇచ్చేందుకు డబ్బులు తీసుకుంటూ ఆర్టీఏ అధికారి చిక్కారు. నిబంధనలకు విరుద్ధంగా రికార్డులతో పనిలేకుండా చేతి వాటాలు చూపిస్తున్నారు అనేందుకు ఈ ఘటనే నిదర్శనం. గతంలోనూ అనిశా అధికారులకు పలువురు ఆర్టీఏ కార్యాలయ సిబ్బంది పట్టుబడినా పరిస్థితి, పనితీరుతో మార్పు రావడం లేదు.

# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు.

**కులగణన వివరణ..**

కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని %దీ=ూ% చట్టం చేసిందని, %దీ=ూ% చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు.

రిజర్వేషన్ సాధన కోసం పూర్తి స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నామని రేవంత్ ఉద్ఘాటించారు. "బీసీ రిజర్వేషన్‌లు 42 శాతం ఇవ్వాలన్నది మా కమిట్‌మెంట్. మా కమిట్మెంట్‌కు విపక్షాల సర్టిఫికెట్ అవసరం లేదు. జంతర్ మంతర్ వేదికగా



మావాయిస్ బలంగా వినిపించాం. మా ఆఖరి పోరాటాన్ని పూర్తి చేశాం. నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్రంలోని బీజేపీనే. బీసీలపై అంత ప్రేమ ఉంటే కేంద్రం వెంటనే బిల్లు ఆమోదించాలి. అబద్ధాలతో ప్రజల్ని మభ్య పెట్టడం బీఆర్ఎస్ నైజం. లోకల్‌బాడీ ఎన్నికలు సెప్టెంబర్ 30లోపు నిర్వహించాలని హైకోర్టు చెప్పింది. ఆలోపు బీసీ రిజర్వేషన్లకు కేంద్రం ఆమోదం తెలపకపోతే ఎలా ముందుకు వెళ్లాలన్నదానిపై ఆలోచన చేస్తాం. ప్రజల అభిష్టం మేరకే పార్టీ నిర్ణయం ఉంటుంది" అని రేవంత్ స్పష్టం చేశారు.

**మద్దతుకు ధన్యవాదాలు ..**

నిన్నటి ధర్నాకు 100 మందికిపైగా ఎంపీలు మద్దతు ప్రకటించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే.. ధర్నాకు మద్దతు తెలిపిన డీఎంకే, ఎన్సీపీ ఎస్పీ ఇతర పార్టీల నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ జంతర్ మంతర్ నిరసన కార్యక్రమంలో కులాలకు అతీతంగా పాల్గొన్నారని తెలిపారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేస్తున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు.

**కిషన్ రెడ్డికి కౌంటర్..**

ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

బీసీ రిజర్వేషన్లపై ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తమ కమిట్‌మెంట్‌కు బీజేపీ సర్టిఫికెట్ అవసరం లేదని తేల్చిచెప్పారు. ప్రజలను అబద్ధాలతో మభ్యపెట్టడం బీఆర్ఎస్ నైజమని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు తమ దగ్గర మూడు మార్గాలు ఉన్నాయని వెల్లడించారు. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపే వరకు తాము వేచి చూస్తామని పేర్కొన్నారు. జీవో ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలకు తాము వెళ్లమని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ఇతర పార్టీలపైనా తాము ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ హైకోర్టు చెప్పినట్లే సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

మరోవైపు.. గురువారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. పార్లమెంటులోని మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఖర్గేతో రేవంత్‌రెడ్డి చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండాసురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తదితరులు హాజరయ్యారు.

# అందరి లెక్కలు సరి చేస్తాం..

-మొదటిపేజీ తరువాయి

బరాబర్ రాసి పెట్టుకుంటాం. ప్రతి ఒక్కరి మాటలు యాది పెట్టుకుంటాం. అన్ని లెక్కలు సెటిల్ చేసే బాధ్యత నాది అని కేటీఆర్ తేల్చిచెప్పారు. కష్టపడి తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణను అద్భుతంగా తయారు చేసుకుంటూ వచ్చాం. తండాలను పంచాయతీలు చేస్తామని కాంగ్రెసోళ్లు చెప్పిన కాలేదు. కానీ కేసీఆర్ హయాంలో తండాలు పంచాయతీలు అయ్యాయి. కొత్త మండలాలు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. ఇవాళ వికారాబాద్‌లో కూడా కలెక్టరేట్ ఏర్పాటు చేసుకున్నాం. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మన కలెక్టరేట్‌లను ప్రశంసించారు. ఇతర రాష్ట్రాల్లోని సెక్రటేరియట్‌లు కూడా తెలంగాణలోని కలెక్టరేట్ల మాదిరి లేవన్నారు. ప్రతి గడప ముందుకు పాలన తీసుకొచ్చారు కేసీఆర్. ప్రతి ఊరిలో రైతు వేదిక, ప్రకృతివనాలు, స్మశానవాటికలు, డంపింగ్ యార్డు ఏర్పాటు చేసుకున్నాం. రైతులకు 24 గంటల ఉచితంగా కరెంట్ ఇచ్చారు. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు అని కేటీఆర్ గుర్తు చేశారు. మనం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించడంలో మనం ఫెయిలయ్యాం. పదేండ్లలో సాధించిన ప్రగతిని చెప్పుకోలేకపోయాం. అవతలోడు వచ్చి ఆశచూపెట్టి గెలిచిండు. గెలిచాక ఏం చేస్తలేడు. కాంగ్రెస్‌ను నమ్మి ఇవాళ బాధపడుతున్నారు. కార్యకర్తల్లాగా మనం చేయాల్సిన పని ఒక్కటే. కేసీఆర్‌కు సీఎం కొత్త పదవి కాదు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో ఈ దుర్మార్గుల ప్రవర్తన వల్ల మళ్లీ 15 ఏండ్లు వెనక్కి పోయే ప్రమాదం ఉంది. అందుకే తెలంగాణను మళ్లీ పట్టాలెక్కించాలంటే కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలి. కార్యకర్తలందరం కలిసి పని చేద్దాం. వికారాబాద్ జిల్లాలో భూముల ధరలు తగ్గాయి. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక మనిషి సంతోషంగా లేడు. తినే అన్నంలో మన్ను పోసుకున్నట్టు ఉందని రైతులు అంటున్నారు. గిట్టుబాటు ధర లేదు. ఎరువులు, విత్తనాలు దొరకడం లేదు. యూరియా కోసం లైన్లలో చెప్పులు పెట్టి ఎదురు చూసే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

**రాహుల్ ప్రధాని అయితేనే బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పలేదు కదా..?**

రాహుల్ గాంధీ ప్రధాని అయిన తర్వాత బీసీ రిజర్వేషన్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో చెప్పలేదు కదా..? అని రేవంత్‌పై కేటీఆర్ మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరిట రేవంత్ రెడ్డి, ఆయన మంత్రి వర్గం, ఎమ్మెల్యేలందరూ నిన్న ఢిల్లీకి పోయారు. ఒక ముఖ్యమంత్రి, దమ్మున్న నాయకుడు ఢిల్లీకి పోతే.. ఏం చెప్పలా.. బీసీ రిజర్వేషన్ల విషయంలో పోతున్న.. నేను రిజర్వేషన్లు తీసుకుని వస్తా అని చెప్పాలి. కేసీఆర్ ఆనాడు ఎట్ల చెప్పిండు.. నేను ఆంధ్రప్రదేశ్ నుంచి ఢిల్లీకి పోతున్న. తిరిగి తెలంగాణలోనే కాలు పెడుతా అని అన్నడు. తెచ్చిండా..? లేదా..? అది దమ్మున్న నాయకుడు చేసే పని. మరి రేవంత్ రెడ్డి ఏమన్నడు. అది చేస్తా ఇది చేస్తా అని పోయిండు. ఇక అక్కడ ఒకరికి మించి ఒకరు ఉపన్యాసాలు ఇచ్చి మైకులను పగులగొట్టిర్రు. ఓ ఎమ్మెల్యే మాట్లాడుతూ మోదీని వంగపెట్టి గుద్దితేనే రిజర్వేషన్లు వస్తాయని అంటడు. ఈ గుద్దుడు తన్నుడు ఏంది.. ఈ పనికి ఢిల్లీకి పోతారా..? ఎవరన్నా..? పోయి ఏం సాధించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మీరే చెప్తిరి. అది కూడా ఎన్నికల్లో కాదు.. విద్యా, ఉద్యోగ, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పటికీ అమలు చేయడం లేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే రిజర్వేషన్లు ఇస్తాని కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పలేదు కదా..? ఆ రోజేమో ఓట్ల కోసం బీసీలను మభ్య పెట్టావు. బీసీ సబ్ ప్లాన్ తెస్తా. చట్టబద్ధత తీసుకువస్తా అని చెప్పినవ్ మరి ఎందుకు చేయలేదు. ఇది నీ చేతుల పనే కదా..? రిజర్వేషన్లు అంటే ఢిల్లీ చేతుల ఉంది. బీసీల బడ్జెట్ ఎక్కడ పోయింది. బీసీలకు కాంట్రాక్టులు వచ్చాయా.. అసెంబ్లీ పెట్టి బీసీ సబ్ ప్లాన్ పాస్ చేయొచ్చు కదా..? ఇవన్నీ నీ చేతుల్నే ఉన్నాయి కదా..? ఇవన్నీ ఇవ్వకుండా ఢిల్లీకి పోయి రిజర్వేషన్లు సాధిస్తా అని పోయిండు. కూట్లే రాయి తీయలేనోడు ఏట్ల రాయి తీస్తా అని పోయిండట. అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడా..? ఇంత విచిత్రమైన మనిషి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

**కేసీఆర్ అంటే ఎందుకింత భయం రేవంత్**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటే నీకు ఎందుకింత భయం నీకు అని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఇంకా గమ్మత్తు ఏంటేంటే రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయి కేసీఆర్‌ను తిడుతుండు. రేవంత్ రెడ్డికి ఏదో సమస్య ఉన్నది. కేసీఆర్ పేరు తీసుకోకుండా ఆయన ఉపన్యాసం ఉండదు. 20 నెలలుగా కేసీఆర్ తన పని తాను చేసుకుంటున్నాడు. ఢిల్లీ అయినా, అసెంబ్లీ అయినా, ఎక్కడ మాట్లాడినా కేసీఆర్ పేరు కలువరిస్తుండు. నిద్రలో కూడా కలువరిస్తుండు అని నా డౌట్. రేవంత్‌కు ఎంత ఫోబియా పట్టుకుందంటే.. కేసీఆర్ అంటే ఎందుకింత భయం నీకు అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. 420 అడ్డమైన హామీలిచ్చి అబద్దాలు చెప్పి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయ్యావు. పని చేయ్.. ఆరు గ్యారెంటీలు అమలు చేయ్. ఎందుకీ డ్రామాలు. బీసీలను మోసం చేస్తున్నావు అంటే నన్ను కూడా తిడుతుండు. ఎవరిది డ్రామా.. రాహుల్ గాంధీతో నీ దోస్తీ ఒక పెద్ద డ్రామా. మోదీతో నీ కుస్తీ ఇంకా పెద్ద డ్రామా. చంద్రబాబు చేస్తున్న జలదోపిడీ విషయంలో నీవు ఫైటింగ్ చేస్తున్నట్టు చేసుడు ఇంకా పెద్ద డ్రామా. నీ మేనిఫెస్టో కూడా ఒక పెద్ద డ్రామా. నీ డిక్లరేషన్లు దాని కంటే పెద్ద డ్రామా. అన్నింటికి మించి నీవు కాంగ్రెస్ పార్టీలో ఉంటా అని నమ్మించడమే పెద్ద డ్రామా. ఈ మనిషిని ఎట్ల నమ్ముతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎప్పటికప్పుడు మాటలు మారుస్తడు. మోదీ స్కూల్‌లో చదివాను.. చంద్రబాబు కాలేజీకి పోయాను.. ఇప్పుడు రాహుల్ గాంధీ వద్ద ఉద్యోగం చేస్తున్నా. అంటే రేపు ఎటన్న పోతా అని చెప్పున్నట్టే కదా.. ఒక సిద్ధాంతం, ఒక నిబద్ధత లేదు ఆయనకు. రేవంత్ డ్రామాలన్నీ ప్రజలందరికీ అర్థమవుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

**తెలంగాణ ఉన్నంత కాలం.. ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది : కేటీఆర్**

తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు.

## రాహుల్ గాంధీ ఆరోపణలు..
## ప్రమాణం చేసి ఫిర్యాదు చేయాలి

లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది. రాహుల్ వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, ఆయన తన ఆరోపణలపై నమ్మకం ఉంటే ప్రమాణపూర్వకంగా ఫిర్యాదు చేయాలని గురువారం స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఫ్యాక్ట్ చెక్' పేరుతో ఒక ప్రకటన విడుదల చేసింది. "మీరు చెప్పేది నిజమే అయితే, ఈ సాయంత్రంలోగా కర్ణాటక ఎన్నికల అధికారికి ప్రమాణ స్వీకార పత్రం సమర్పించాలి. తద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఒకవేళ మీ ఆరోపణలపై మీకే నమ్మకం లేకపోతే, అర్థరహితమైన అభిప్రాయాలకు రావడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలి" అని ఈసీ రాహుల్‌కు హితవు పలికింది. అంతకుముందు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో భారీ ఎత్తున ఎన్నికల మోసం జరిగిందని రాహుల్ ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఇలాంటి అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. బెంగళూరు సెంట్రల్‌లో బీజేపీకి 32,707 ఓట్ల ఆధిక్యం రాగా, ఒక్క మహదేవపురలోనే ఆ పార్టీకి 1,14,046 ఓట్ల భారీ ఆధిక్యం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఈ ఒక్క సెగ్మెంట్‌లోనే దాదాపు 1,00,250 ఓట్లను దొంగిలించారని, బీజేపీతో కుమ్మక్కై ఈసీయే ఈ మోసానికి పాల్పడిందని ఆయన ఆరోపించారు. డూప్లికేట్ ఓటర్లు, ఇతర రాష్ట్రాల్లోనూ ఓట్లు ఉన్నవారి పేర్లను ఆయన ఉదహరించారు.

**రాహుల్ వ్యాఖ్యలపై కేంద్రం ఆగ్రహం**

రాహుల్ గాంధీ ఆరోపణలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా ఖండించారు. రాహుల్, ఆయన బృందం చేస్తున్న వాదనలు నిరాధారమైనవని, రాజకీయ ప్రేరేపితమైనవని విమర్శించారు. ఎన్నికల సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమకు అనుకూలంగా తీర్పులు రానప్పుడు సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ సంస్థలను కించపరచడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని ఆయన అన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనేది స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జరుగుతున్న ప్రక్రియేనని, ఇందులో కొత్తగా చేస్తోంది ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు.

## చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా కృషి

-మొదటిపేజీ తరువాయి

మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రిగారు అభినందించారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రిగారు ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో గౌరవ ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఎఎఊఐ ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. తరువాత మంత్రిగారు మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో మన రాష్ట్రమే మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. ఎఎఊఐ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ) ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు చీరలను, ఎవశ్రీజీనిణజీనినిజీ జీబీబిష్ట్రవనిబితిఇ లివజీలవబ లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్న నేపథ్యంలో, ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నగరంలో కురుస్తున్న కుండపోత వానలపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి, అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో అర్ధరాత్రి వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినట్లు సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ, పోలీసు, ట్రాఫిక్, జలమండలి (హైడ్రా) అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రానున్న రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున, అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. వర్షాలు, వరదల వల్ల ఏవైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే, వాటిని ఎదుర్కొనేందుకు అధికారులు సర్వసన్నద్ధంగా ఉండాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆయన గట్టిగా సూచించారు.

## కుల వృత్తులను కాపాడేందుకు కేంద్రం ప్రయత్నిస్తుంది

**గోదావరిఖని:** జిల్లాల పర్యటనలో భాగంగా స్థానిక శ్రీమయు గ్రాండ్ హోటల్లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు గారు ముఖ్య అతిధులుగా హాజరైనారు.. రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి మొట్టమొదటి సారిగా రామగుండం ప్రాంతానికి విచ్చేసిన అధ్యక్షుల వారికి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పూర్ణకుంభ స్వాగతం పలికారు...సింగరేణి కార్మికుల గుర్తుగా కందుల సంధ్యారాణి బీఎంఎస్ నాయకుల ఆధ్వర్యంలో తట్టాచెమ్మస్ ను బహూకరించారు...ఈ సందర్భంగా కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ...రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సమ స్యలు తెలుసుకునేందుకు మరోసారి రామగుండం లో పర్యటిస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. కుల వృత్తులను కాపాడేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని, కుల వృత్తుల వారిగా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర పథకాలను అర్హులైన కుల వృత్తులు చేస్తున్న ప్రజలకు చేరేలా బీజేపీ శ్రేణులు కృషి చేయాలన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అడ్డగోలు అమలు కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారు**

**కాంగ్రెస్ అంటేనే గాంధీ భవన్ నుంచి గజ్వేల్ దాకా కొట్లాటలు,**

**బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు దొంగ నాటకం ఆడుతున్నాయి**



కాంగ్రెస్ అంటేనే కుమ్ములాటలు దోచుకునుడు దాచుకునుడు సెటిల్మెంట్లు, స్కాములు ఎక్కడ చూసినా ధర్నాలు రాస్తారోకోలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాల మీద ప్రతిపక్షాలు ప్రజాపక్షాలు అన్ని పక్షాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతున్న ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అసహ్యించుకుంటున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా అంచుల్లో ఉందని ఇచ్చిన అమలు కానీ ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాక పూటకో మాట మాట్లాడుతూ రోజుకు డైవర్షన్ రాజకీయం చేస్తూ, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చివాట్లు పెట్టిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని ముందుకు తీసుకువచ్చి స్థానిక సంస్థలను ఎన్నికలు జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికలు పెడితే ఒక్క సర్పంచ్ కూడా గెలవమని కాంగ్రెస్ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని తెలిసి మరొక్కసారి కామారెడ్డి డిక్లరేషన్ బీసీలకు 42% ఇస్తామని చెప్పి రిజర్వేషన్ పేరుతో మరొకసారి బీసీలకు మోసం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని మండిపడ్డారు 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేస్తుంటే కాంగ్రెస్ హైకమాండ్ అని చెప్పుకునే సోనియాగాంధీ కానీ, రాహుల్ గాంధీ కానీ, ప్రియాంక గాంధీ కానీ, మల్లికార్జున ఖర్గే కానీ రేవంత్ రెడ్డి చేస్తున్న దీక్షకు సంఘీభావం కూడా తెలుపలేదని, రేవంత్ రెడ్డి మీద నమ్మకం లేకపోవడంతో సంఘీభావం తెలుపలేని పరిస్థితులలో కాంగ్రెస్ హై కమాండ్ ఉందని తెలిపారు, తమ సొంత పార్టీ నాయకులు బీసీ డిక్లరేషన్కు మద్దతు తెలుపకపోవడం చాలా రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు ఒకవైపు బిజెపి మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అసాధ్యమని ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ఎలా ఇస్తారని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎలా సాధ్యమని రేవంత్ రెడ్డిని అడుగుతే రేవంత్ రెడ్డి సమాధానం ఇవ్వలేక దొంగ దీక్షలు చేస్తూ బీసీలకు మోసం చేస్తూ ఇటు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం, అటు బిజెపి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు నిన్న రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడం మరొక్కసారి బీసీలకు మోసం చేయడమే అని తెలిపారు అలాంటప్పుడు అసాధ్యం కానీ హామీలను బీసీలకు కామారెడ్డి డెకరేషన్ ద్వారా ఎందుకు ఇచ్చారని మండిపడ్డారు కేవలం రాజకీయ లబ్ధి కోసమే రేవంత్ రెడ్డి ఆరాటపడుతున్నారని తన కుర్చీని కాపాడుకోవడానికి రోజుకు డ్రామాతో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు స్థానిక సంస్థల ఎన్నికలలో గెలవలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి ఉందని తెలిసి సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు పెట్టకుండా పబ్బం గడుపుతున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్రంపై చిత్తశుద్ధి లేదన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టులపై, రైతు మీద గాని ,ఎడ్యుకేషన్ మీద గాని, ఆరోగ్యం మీద గాని రేవంత్ రెడ్డికి అవగాహన లేదని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అన్నింట అన్ని వర్గాలలో, పథకాల అమలులో అన్నింట వైఫల్యం చెందారని తెలిపారు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, ఈ రేసింగ్ ఇలాంటి అంశాలను ముందు వేసుకొని రాజకీయ పబ్బం గడుపుతున్నారని తెలిపారు కాళేశ్వరం పై 630 పేజీలను నివేదిక వస్తే కేవలం 60 పేజీల మాత్రమే ముందు పెట్టుకుని రొటీన్ గా చెప్పిన మాటలను చెప్పి పసలేని మాటలు పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డి అలవాటైపోయిందని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రానికి మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లాంటి రిజర్వాయర్ల నిర్మాణాలు ఇంకా ఎన్నో జరగాలని తెలిపారు రిజర్వాయర్లు కడితేనే తెలంగాణ ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఆర్థికంగా ఉంటారని తెలిపారు రిజర్వాయర్లు కట్టకుండా కమిషన్ల పేరుతో రైతులకు సాగునీరు అందించకుండా రైతుల జీవితాలతో చెలకాట మారుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు ఎస్ ఎల్ బి సి టన్నల్ లో ఎనిమిది మంది చనిపోయిన ఇప్పటివరకు కనీసం మృతదేహాలను వారి కుటుంబ సభ్యులను అప్పగించకపోవడం వారి బొక్కలు కూడా తీయలేని పరిస్థితిలో రేవంత్ రెడ్డి ఉందని మండిపడ్డారు చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మనిపడ్డారు రాష్ట్ర ప్రజలు చీకడుతున్న ప్రభుత్వం అని మనం తెలిపారు, మల్లన్న సాగర్ గత ప్రభుత్వం పూర్తిచేసే కాలువల నిర్మాణాలు కూడా గత ప్రభుత్వం పూర్తి చేయడం జరిగిందన్నారు అక్కడక్కడ కొన్ని కాలువల పనులు పెండింగ్లో ఉంటే వాటిని కూడా పూర్తి చేయలేని దుర్మార్గ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు మల్లన్న సాగర్ రిజర్వాయర్ కింద సింగూర్ కెనాల్, సంగారెడ్డి కెనాల్, జగదేపూర్ కెనాల్, అనాజ్పూర్ కెనాల్, బందారం అంకిరెడ్డిపల్లి కెనాల్, మునుగడపకి కాలువలకు నిర్మాణం చిన్న చిన్నగా పనులు నిర్మాణం చేయాల్సి ఉంటే ఈ ప్రభుత్వమే ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి పెండింగ్ పనులను చేయకపోవడం చాలా దారమని మండిపడ్డారు వర్షాలు లేక రైతుల పంటలు ఎండిపోతున్న కాలువల ద్వారా సాగునీరు అందించని దద్దమ్మ దుర్మార్గ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని మండిపడ్డారు కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెంకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు హైదర్ పటేల్,కౌన్సిలర్ బొగ్గుల చందు, లక్ష్మాపూర్ సర్పంచ్ స్వామి, నాయకులు పాల రమేష్ గౌడ్, కో ఆప్షన్ ఉమర్, అహ్మద్, చాట్లపల్లి సర్పంచ్ నరేష్ గుప్తా, తదితరులున్నారు

# ఘనంగా నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన పూజలు.





**- ఈ నెల 8న ప్రాయశ్చిత్త హెూమం**

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :** హుజూరాబాద్ పట్టణంలోని కేసీ క్యాంపులోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు నిఖిలాచార్యులు, నందకిశోరాచార్యులు, శ్రీహర్షచార్యులు, సుదర్శనా చార్యులు, రామాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విగ్రహాలను గూడూరు ప్రభాకర్ రెడ్డి సుమవాణి, ఊరడి సుధాకర్ రెడ్డి-సుగుణ, పీవీ నరేష్, సారయ్య- సుజాత, చందా నగేష్- జ్యోతి, రాజు, సురేందర్, గణపతిరెడ్డి బహూకరించారు. 6న నిత్య హెూమం, ఆదివాస హెూమం, జల, క్షీరాధివాసం, నిత్య పూర్ణాహుతి, 7న మూర్తులకు పంచామృతాభిషేకం, వాస్తు హెూమం, నిత్య పూర్ణాహుతి, ఫల, పుష్ప, శయ్యాధివాసం, ధాన్యాధివాస, 8న ప్రాయశ్చిత్త హెూమం, మహా పూర్ణాహుతి, ఉదయం 11.15గంటలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రాణ ప్రతిష్ఠ, నేత్రోన్మలనం, కుంభప్రోక్షణ, ద్రిష్టి కుంభ, శాంతి కళ్యాణం, ఋత్విక్ గరణం, మహదాశీర్వచనం, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాసి సురేందర్ దంపతులు తోపాటు భక్తులు పాల్గొన్నారు.

# ఈరోజు ఇల్లంతకుంట గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి వినయ్ ఇల్లంతకుంట మండలం** లక్ష్మణపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్యామల ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి అదేవిధంగా అంగన్వాడీ టీచర్స్ సంగీత అలివేలు, ప్రభలత తల్లులు రోజా రాణి తల్లులు పాల్గొనడం జరిగింది తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించి పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టాలని అదేవిధంగా ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని చెప్పడం మంచి పోషకాలు తీసుకోవడం గురించి తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం జరిగింది



## ఆగస్టు 11 న జాతీయ నులిపురుగుల దినోత్సవంను పురస్కరించుకొని జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహనా సదస్సులో పాల్గొన్న డా. జరీనా



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆగస్టు 11 న జాతీయ నులిపురుగుల దినోత్సవంను పురస్కరించుకొని కళాశాలకు చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి అయిన డాక్టర్ జరినా రావడం జరిగింది. వారు విద్యార్థులను ఉద్దేశించి కళాశాలలో నులిపురుగుల నివారణకై ఆల్బెండైజల్ టాబ్లెట్లను 11 ఆగస్టు 2025 తేదీన ప్రతి విద్యార్థికి అందించడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా విద్యార్థులందరూ కూడా 11వ తేదీ నాడు ఉదయం తప్పకుండా తిని రావాలి అలా వచ్చిన వారికి మాత్రమే టాబ్లెట్లు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఎలాంటి అనారోగ్య స్థితిలో ఉన్న, తిని రాకపోయిన అలాంటి వారికి టాబ్లెట్స్ ఇవ్వడం జరగదు అని తేలిపారు. అదే విధంగా ప్రతి విద్యార్థి వారి యొక్క ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇంటికి ఆవరణంలో ఎలాంటి నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి మరియు చేతులను ప్రతిరోజు తినేటప్పుడు అదే విధంగా పదేపదే శుభ్రం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంకు కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయ రావు అధ్యక్షత వహించారు . ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నులిపురుగుల నివారణకై టాబ్లెట్ లు విద్యార్థులు తప్పకుండా తీసుకోవాల్సిందిగా, అలాగే టాబ్లెట్స్ వేసుకుంటే వచ్చే ప్రయోజనాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తులసి దాస్, వాసుదేవరావు, మల్లా రెడ్డి, రామరాజు ,రాజేశం, రాజశేఖర్, సాయి చరణ్, సుగుణ, సుహాసిని, రేణుక మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు పండ్లు పంపిణీ .

**జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో..**





**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం అర్థ శాస్త్ర విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట అధ్యాపకులు, విద్యార్థులు, ఇన్ చార్జి ప్రిన్సిపాల్.. పట్టణంలోని బాలాజి చేనేత సహకార సంఘం కార్మికులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇన్ చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఓ. కుమార్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో చేనేత రంగం పోషించిన పాత్రను కొనియాడారు.అర్థ శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కే. రాజేంద్రం మాట్లాడుతూ.. ప్రస్తుతం చేనేత రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. అనంతరం.. విద్యార్థులు, అధ్యాపకులు 40 మంది చేనేత కార్మికులకు ఫ్రూట్స్ పంపిణీ చేసి.. జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మనోజ్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలు.



**జనగామ,ఆగస్టు 07 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** స్థానిక మినీ స్టేడియం ధర్మ కంచాలో ఈరోజు జావిలిడే మరియు కిడ్స్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలు ఘనంగా జరిగాయి ఈ పోటీలకు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఎఎస్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు వచ్చే ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాయి, మరియు 2% పోసిషన్ కూడా ఉపయోగపడుతుందని కావున ప్రతి ఒక్కరు కూడా విధిగా ఆటల్లో పాల్గొని శారీరక ఆరోగ్యం పెంపొందించుకోవాలని కోరారు, కార్యక్రమంలో జనగామ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీపెద్ది వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా యంత్రాంగం సహకరించిందని ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు చేయడానికి మాకు ఇది ఒక ఉత్సాహం లాంటిదని తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా అధికారి బైరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాని తెలంగాణ నిర్వహణ కార్యదర్శి పగడాల వెంకటేశ్వర్ రెడ్డి కోశాధికారి ఆవుల అశోక్ నిర్వహణ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి కిరణ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సుగుణాకర్,తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మనోజ్ కుమార్. హనుమంతరావు రాజు, కిష్టయ్య, గౌర్సింగ్, శ్రీనివాసు, పాండ్యా, నాగరాజు, కొద్దూస్, దిలీప్, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ టి ఎన్ జి ఓ ఎస్ కాలనీ లోని పోచమ్మ తల్లి దేవాలయంలో మూడవ వార్షిక కళ్యాణోత్సవనీకి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆహ్వానించడం జరిగినది



**జనగామ,ఆగస్టు 07 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** అంబేద్కర్ నగర్ టి ఎన్ జి ఓ ఎస్ కాలనీ లోని పోచమ్మ తల్లి దేవాలయంలో మూడవ వార్షిక కళ్యాణోత్సవం తేదీ 10/08/2025 రోజున జరుపబడుచున్న సందర్భంగా ఈరోజు దేవస్థాన కమిటీ సభ్యులు రాజనరసయ్య కొత్త విజయ్ పాల్ రెడ్డి బికు నాయక్ మరియు పోచమ్మ తల్లి ఉత్సవ కమిటీ మహిళా కన్వీనర్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ మరియు స్థానికులు సుజాత, మేఘమాల, లక్ష్మి సమ్మక్క, మానస అందరూ పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యే ని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగినది అలాగే అమ్మవారి ఆశీస్సులతో త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి త్వరగా రావాలని దేవుని కోరుకుంటూ పరామర్శించి రావడం జరిగింది

# కాంగ్రెస్ హయాంలో...చేనేతకు పూర్వ వైభవం తెస్తాం

**స్వదేశీ ఉద్యమం పూర్తిగా చేనేత రంగానికి ప్రాధాన్యత**

**– చేనేత విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి**

స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా స్వదేశీ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రంగానికి పూర్వ వైభవం తెస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు చేనేత కార్మికులు, చేనేత రంగాన్ని నిర్వీర్యం చేయగా, చివరకు దసరా పండగ సందర్భంగా పంపిణీ చేసిన చీరలను సైతం సూరత్ వంటి ప్రాంతాలలో కొనుగోలు చేసినట్లు ఆరోపించారు. చేనేత కార్మికులకు చీరల తయారీ ఆర్డర్ పేరిట వారిని నట్టేట ముంచినట్లు విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పెద్దపీట వేయడంతో పాటు చేనేత రంగానికి నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేనేత కార్మికులకు ఉపాధి, ఆర్థిక లబ్ది చేకూరేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఆర్టీసీ, పోలీసు, ప్రభుత్వ యూనిఫామ్, ఆరోగ్య విభాగాల్లో చేనేత కార్మికుల నుండి వస్త్రాలను కొనుగోలు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. అలాగే చేనేత కార్మికులకు పెన్షన్ పెంచడంతోపాటు రూ లక్ష లోపు పాత రుణాలు మాఫీ చేసినట్లు గుర్తు చేశారు. అలాగే చేనేత మిత్ర, నేతన్న భీమా, హెల్త్ కార్డులు తదితర వర్తింప చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా స్వదేశీ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆధునికత జోడిస్తూ కుటీర పరిశ్రమపై ఆధారపడిన చేనేత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. చేనేత ముడి సరుకుపై కేంద్రం విధిస్తున్న



జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా ఆర్థికంగా ప్రయోజనం కల్పించినట్లు అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజారా మాజీ అధ్యక్షులు గాడిపల్లి శ్రీనివాస్, నేతలు గుండు లక్ష్మణ్, సబ్బని నరేష్, ప్రేమ్ కుమార్, మోనగారి రాజు, రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు అగ్ర్. డప్పు గణేష్, కన్నా యాదవ్, చెప్యాల శేఖర్, అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమానికి సర్వం సిద్ధం..

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : సోమవారం రోజున జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూల కార్యక్రమంకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ తెలియజేస్తూ జమ్మికుంట మండల పరిషత్ లో మండల స్థాయి అధికారులకు ఎన్ డి డి మీద కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి ఎన్ డి డి కార్యక్రమం విజయవంతం కావడం కోసం సలహాలు సూచనలు మండల స్థాయి అధికారులకు నివేదించడం జరిగింది,మున్సిపల్ పరిధి మరియు మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందని, 11వ తేదీ నాడు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకొని పిల్లలకు 18వ తేదీ నాడు వేయడం జరుగుతుందని,సోమవారం (11వ తేదీ ఆగస్టు) రోజు జరగబోయే జాతీయ నులిపురుగుల కార్యక్రమం విజయవంతం చేయుటకు ప్రజాప్రతినిధులు,అధికారులు, పత్రికా ప్రతినిధులు సహకరించగలరని కార్యక్రమాన్ని విజయవంతం



చేయగలరని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ ఎంపీడీవో , హేమలత ఎంఈఓ ,డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, రమాదేవి అంగన్వాడి సూపర్వైజర్, మహేష్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్, నరేందర్ హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# వారాహి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు ఘన సన్మానం..

**చేనేత కార్మికులను సత్కరించిన వారాహి ఫౌండేషన్ చైర్మన్ కుడికాల భాస్కర్ ...**

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు**

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : హుజూరాబాద్ : హుజూరాబాద్ పట్టణంలోని రాంపూర్ గ్రామంలోగల బాపుజీ చేనేత సంఘంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారాహి ఫౌండేషన్ చైర్మన్ కుడికాల భాస్కర్ హాజరై బాపుజీ సంఘంలో పని చేస్తున్నటువంటి నేత కార్మికులకు టిఫిన్ బాక్స్ లతోపాటు, చేనేత కండువాలు బహుకరించి వారిని సత్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ....చేనేత దినోత్సవం సందర్భంగా నేత కార్మికులకు సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని పద్మశాలి కార్మికుల శ్రేయస్సు కొరకు నావంతు సహాయక సాకారం అందిస్తున్నానని తెలిపారు. కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడుతానని హామీ



ఇచ్చిన కుడికాల భాస్కర్ గారిని చేనేత కార్మికుల నాయకులు రాజమౌళి తోపాటు మిగతా నేత కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారాహి సంస్థ డైరెక్టర్లు చిలుకమారి శ్రీనివాస్, గాజవెల్లి మనోహర్, జినుకల్ల లక్ష్మణ్ రావు, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యక్షులు ఇప్పలపల్లి



చంద్రశేఖర్, తెలంగాణ చౌరస్తా తెలుగు దినపత్రిక స్టేట్ కోఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూ చీఫ్ గాజంగి అఖిల్, శాలపల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రమేష్ , శాలపల్లి పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు అడెపు పోచమల్లు, స్థానిక పద్మశాలి నాయకులు కురపాటి రామచంద్రం, చంద్రమౌళి, వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లీ.. చల్లంగా చూడు..




**డప్పు వాయిద్యాలతో మార్మోగిన ఆలయాలు..**

**పోచమ్మ తల్లికి శ్రావణమాస బోనాల సమర్పణ భక్తి శ్రద్ధలతో మొక్కులు..**

**భక్తులకు ఇబ్బందులు కలుగకుండా వసతులు కల్పించిన గ్రామస్థులు..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** ఫరూఖ్ నగర్ మండల పరిధిలో బూర్గుల గ్రామంలో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. గ్రామంలో శ్రావణ మాస బోనాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. డప్పు చప్పుళ్లు,ఊరేగింపులతో పోచమ్మ తల్లి ఆలయానికి బోనాలతో తరలి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లికి, పోతురాజ్ లింగానికి బోనాన్ని సమర్పించి చల్లగా చూడమని వేడుకున్నారు. కుటుంబ సమేతంగా తల్లి ఆశీర్వాదాన్ని తీసుకుని కోళ్లతో మొక్కులు తీర్చుకున్నారు.కాగా, బోనాల సందడితో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది.గ్రామ దేవత పోచమ్మ తల్లీ చల్లగా చూడాలని కోరుతూ ప్రజలు ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ప్రతీ ఇంటి నుంచి మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామ పురవీధుల గుండా విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, యువత డీజే నృత్యాలు కేరింతలు మధ్య పోచమ్మ అమ్మవారి ఆలయం చుట్టూ బోనాలతో ప్రదిక్షణలు చేసి అమ్మవారికి నైవేద్యం



సమర్పించారు. ఈ సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని ఆ తల్లిని వేడుకున్నారు..ఈ సందర్భంగా మహిళలు, పిల్లలు, పెద్దలు కొత్త దుస్తులు దరించి నెత్తిన బోనం పెట్టుకుని డప్పుచప్పుళ్ళ మధ్య పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. పోచమ్మకు బోనం, నైవేద్యం సమర్పించి తమ కుటుంబాలను సల్లంగా చూడు తల్లీ అంటూ మొక్కులు చెల్లించుకున్నారు..

## అన్న జ్ఞాపకార్థం వైకుంఠ రథం విరాళం..




**వర్గల్ ఆగస్ట్ 07** వర్గల్ మండలం తుంకి ఖల్సా గ్రామంలో గంగుమల్ల కొండల్ రెడ్డి తన అన్నా కీర్తిశేషులు సురేందర్ రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత వైకుంఠ రథాన్ని బుధవారం గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తన అన్న జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్ని రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాలనుకుని వైకుంఠ రథాన్ని మండల మరియు గ్రామ ప్రత్యేక అధికారుల సమక్షంలో విరాళంగా అందజేసినట్లు తెలిపారు.

## గోవుల అక్రమ రవాణాను అడ్డుకున్న బీజేపీ కార్యకర్తలు



**ములుగు ఆగస్టు 07:** గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వ పరంగా పోలీస్ చెకోపోస్టులను ఏర్పాటు చేసినా గోవుల అక్రమ రవాణాకు అడ్డుకట్టపడటం లేదు. రాత్రి వేళల్లో ట్రక్కులు, డీసీఎంలు, ఐచర్ వాహనాల్లో గోవులను గోవధశాలలకు తరలిస్తున్నారు. ములుగు మండలం వంటిమామిడి పెట్రోల్ బంక్ వద్ద గురువారం మధ్యానం టాటాఏసీ వాహనంలో గోవులను అక్రమంగా తరలిస్తుండగా జిల్లా బీజేపీ నాయకుడు పల్లె రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. సదరు వాహనాన్ని బీజేపీ కార్యకర్తలు ద్విచక్రవాహనాలతో వెంబడించి వాహనాన్ని పట్టుకున్నారు. సదరు వాహనంలో 13 ఆవులను ఉండటంతో పోలీసులకు బీజేపీ కార్యకర్తలు సమాచారం అందించారు. వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 13 ఆవులను రాజేపేట గోశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో మహేష్, నవీన్, రాజు,శ్రీకాంత్,శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పచ్చని షాద్ నగరే లక్ష్యంగా వన మహోత్సవం

**మొక్కలు నాటిన సిడిఎంఏ డైరెక్టర్ జ్యోత్స్న**

**కార్యక్రమానికి హాజరైన పదో వార్డు మాజీ కౌన్సిలర్ శ్రావణి**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చద నాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని మొక్కలు నాటిన సిడిఎంఏ డైరెక్టర్ జ్యోత్స్న అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని పదవ వార్డు ప్యారడైజ్ కాలనీలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రావణి, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తదితర అధికారులు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటి మాట్లాడారు. వన మహోత్సవం కార్య క్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు కాపాడాలన్నారు ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## బీసీ రిజర్వేషన్ కై ఢిల్లీ గడ్డపై తెలంగాణ కాంగ్రెస్ సైన్యం

**బీసీ కోటా కోసం కాంగ్రెస్ పోరుబాట ఢిల్లీలో సామూహిక నిరసనలో**

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబైదుల్ల కొత్వాల్**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** ఈరోజు ఢిల్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్లకై రెండవరోజు సామూహిక నిరసనలో భాగంగా ఢిల్లీ గడ్డపై తెలంగాణ భవన్ నుంచి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్ల కొత్వాల్ రెండవ రోజు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.. మాజీ ఎమ్మెల్యే ప్రతాప రెడ్డి మాట్లాడుతూ.. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదు అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ బీసీల హక్కుల కోసం రాజీపడదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ పోరాటం అని తెలిపారు, తెలంగాణ రాష్ట్రం బీసీలకు న్యాయమైన 42 శాతం కోటా కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కనబరుస్తుందని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు, బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, బీసీల హక్కులు రావాల్సిందే అని పేర్కొన్నారు, బీసీ రిజర్వేషన్ల పెంపునకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు దేశవ్యాప్తంగా చాలా ప్రభుత్వాలు పెద్దఎత్తున మద్దతు తెలుపుతున్నారని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి మెడలు వంచైనా సరే తెలంగాణ రాష్ట్ర బీసీలకు 42 శాతం సాధిస్తామని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఓబేదుల్లా కొత్వాల్ గారు నాగర్ కర్నూల్ మాజీ జెడ్పిటిసి కొండా మణిమా నాగేష్ మరియు షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# మాపై "నక్సలైట్ల" ముద్ర వేశారు..!

మా ఫోన్లను ట్యాపింగ్ చేశారు

షాద్ నగర్ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన నేత రఘునాయక్

ఎన్నికల్లో గెలవకుండా.. మా ప్రత్యర్థులే ఈ పని చేశారు

సిట్ సంస్థ దర్యాప్తులో ఆధారాలు ఇచ్చాం..

గత ఎన్నికల్లో 20 వేలకు పైగా ఎమ్మెల్యే శంకర్ కు మెజార్టీ తగ్గడానికి కారణం కూడా ఇదే

'షాద్ నగర్ డిక్టేటర్లు"గా చలామణి అయ్యేందుకే ఫోన్ల ట్యాపింగ్

మీడియాలో వార్తలు వస్తే కూడా కొందరు ఎగిరెగిరి పడ్డారు..

నీచంగా మా ఫోన్లు విన్నా.. మీ ఎత్తుగడలు పారలేదు

మీరు చేసిన పనికి శిక్ష అనుభవించక తప్పదు






**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** గత ఎన్నికల సందర్భంగా మా రాజకీయ ప్రత్యర్థులే మా ఫోన్లను ట్యాపింగ్ చేయించారు.. సిగ్గు లేకుండా మాపై నక్సలైట్లు, తీవ్రవాదులు అనే ముద్ర వేసి మా ఫోన్లలో రహస్యాలు వినేందుకు బరితెగించారు. తగుదునమ్మా అని మీడియా ముందు మా గోడు వెళ్ళబోసుకుంటే కొందరు ఎగిసిఎగసి పడ్డారని.. త్వరలోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఓ కొలిక్కి రాబోతుందని దీనికి కారణమైన కొందరు శిక్ష అనుభవించక తప్పదని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘునాయక్ లు సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలతో తమ రాజకీయ ప్రత్యర్థులు గత ఎన్నికల్లో తమ ఫోన్లను ట్యాపింగ్ చేయించారనీ ఇది దుర్మార్గమైన చర్యగా వారు అభివర్ణించారు. రాజ్యాంగం తమకు ఇచ్చిన హక్కును భంగపరిచే అధికారం ఎవరికి లేదన్నారు. భారతదేశ సార్వభౌమత్వానికి ఆపద రాకుండా, శాంతిభద్రతలు విచ్ఛిన్నం కాకుండా పోలీసులు తీసుకునే ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా నక్సలైట్లు, తీవ్రవాదులు, ఇంటర్నేషనల్ మాఫియా కదలికలను పసిగట్టేందుకు ప్రభుత్వం వాడుకునే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తమపై నక్సలైట్లుగా వారి సానుభూతిపరులుగా లేదా ఇంటర్నేషనల్ మాఫియా, తీవ్రవాదుల ముద్ర వేసి తమ ఫోన్ నంబర్లను కొందరికి అప్పగించి వారి ద్వారా తమ కార్యకలాపాలను ఫోన్ల ద్వారా విన్నారని ఇది ఎంతో దుర్మార్గం అని పేర్కొన్నారు. ఇలాంటి వాళ్లకు భవిష్యత్తులో ఎలాంటి శిక్ష పడితే బుద్ధి వస్తుందో అదే జరగబోతుందని పేర్కొన్నారు. తాము బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో సిట్ దర్యాప్తు సంస్థను కలుసుకొని తమ అభిప్రాయం (రఘునాయక్, బాబర్ ఖాన్, కృష్ణారెడ్డి) తెలియజేయడం జరిగిందని కొన్ని ఆధారాలు సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. తమ రాజకీయ ప్రత్యర్థి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తమకు అనుమానాలు ఉన్నాయని వారే ఇదంతా చేయించారని గతంలో మీడియా ముందు చెప్పిన విధంగానే ఒక అభిప్రాయాన్ని సైతం దర్యాప్తు సంస్థ దృష్టికి తీసుకెళ్లామని ఆ కోణంలో కూడా విచారణ జరిపితే నిందితులెవరో తెలిసిపోతుందని వారు పేర్కొన్నారు.

**మా ఫోన్లు వింటే ఎవరికి లాభం..?**

కాంగ్రెస్ పార్టీలో మా ఫోన్లు వింటే ఎవరికి లాభమో ప్రజలు గమనిస్తున్నారని, గత ఎన్నికల్లో తమ రాజకీయ ప్రత్యర్థులు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ఆసరాగా చేసుకొని ఎన్నికలకు 15 రోజుల ముందు నుండి తమ ప్రతి కదలికను ఫోన్ సమాచారాన్ని సేకరించారని పేర్కొన్నారు. అంతేకాదు గత ఎన్నికల్లో తమ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కు కచ్చితంగా 20,000 మెజార్టీ తగ్గిందని దీనికి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమే కారణమని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు ఎన్నికల్లో కూడా అప్పటి అభ్యర్థి ప్రతాప్ రెడ్డికి కూడా చాలా మోసం జరిగిందని అప్పట్లో కూడా ఆయన ఓటమికి ప్రధాన కారణం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అని రఘునాయక్ పేర్కొన్నారు. "నాయకులు పార్టీలు మారవచ్చని పౌరుల హక్కులు మాత్రం మారవన్న" విషయాన్ని గుర్తుంచుకోవాలని రఘునాయక్ పేర్కొన్నారు.

**డిక్టేటర్లుగా చలామణి..**

షాద్ నగర్ నియోజకవర్గంలో గతంలో కొందరు నాయకులు డిక్టేటర్లుగా చలామణి అయ్యేవారని గుర్తు చేశారు. తమకు షాద్ నగర్ లో ఎవరు ఎదురు చెప్పవద్దు, ఎవరు తమను విమర్శించవద్దు, ఎవరు మా జోలికి రావద్దు, ఎవరు తమ అధికారాన్ని దూరం చేయకూడదు అనే పెడ ధోరణితో డిక్టేటర్లుగా చలామణి అయ్యారని, కానీ తాను ఒకటి తలుచుకుంటే దైవం మరొకటి తలుచుకుందని ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని రఘునాయక్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏం చేసినా నడుస్తుందని భావనతో కొందరు డిక్టేటర్షిప్ చేశారని దానిని ప్రజలు గొయ్యి తీసి పాతి పెట్టారని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ ఏ మొహం పెట్టుకుని ప్రజల్లో విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా తిరుగుతున్నారో వాళ్లకే తెలియాలని రఘునాయక్ ఘాటైన విమర్శలు గుప్పించారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కే. చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు యాదగిరి యాదవ్ పాల్గొన్నారు..

# మామిండ్లవాడలో కార్డన్ సెర్చ్ - అనుమానాస్పద 76 వాహనాల స్వాధీనం..





అసాంఘిక కార్యకలాపాల అరికట్టేందుకే ఆకస్మిక తనిఖీలు అడిషనల్ డిసిపి.

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : హుజురాబాద్ ఆగస్టు 07 పట్టణంలోని మామిండ్లవాడ కాలనీలో గురువారం భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు అకస్మికంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు అడిషనల్ డీసీపీ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు పలు ఇళ్లలో తలుపులు తట్టి తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేకుండా ఉంచిన 55 ద్విచక్ర వాహనాలు, 9 ట్రాక్టర్లు, 7 ఆటోలు, 3 కార్లు, 2 బొలెరో వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. అద్దెకు ఇల్లు ఇవ్వబోయే వారు ముందుగా వ్యక్తుల గుర్తింపు పత్రాలు పరిశీలించాలన్నారు. అనుమానాస్పదంగా కన్పించే వ్యక్తులు కనిపించిన వెంటనే 100 నెంబరుకు సమాచారం ఇవ్వాలి అని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలన అరికట్టేందుకే ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటి యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ అరికట్టేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను డిసిపి, ఏసిపి, పోలీసు అధికారులు, ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ తనిఖీల్లో ఏసీపీ వాసంశెట్టి మాధవి, నలుగురు సీఐలు, ఏడుగురు ఎస్సైలు, సుమారు 100 మంది పోలీస్ సిబంది పాల్గొన్నారు. పోలీసుల ఈ చర్యలతో స్థానికుల్లో భద్రతాపట్ల నమ్మకం పెరిగినట్లు తెలుస్తోంది.

## తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ

**కోరుట్ల :** తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం లాంటివి అని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ముందస్తు రాఖీ పౌర్ణమి పండుగ పర్వదిన వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత చాటిచెబుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు చురుగ్గా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, సమాజంలో ప్రేమానురాగాలతో ఎదుగుతారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు కలిగే లాభాలు, తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల కలిగే నష్టాలు కూడా వివరిం చారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారము ఇవ్వడం వల్ల పిల్లలకు జరిగి లాభాలను మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ వివరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు ఒక బాండింగ్ పెరుగుతుంది అని తెలిపారు. పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ ఐక్యూ ఎక్కువగా తల్లిపాల ముందే లభిస్తాయి పుట్టిన వెంటనే ముర్రిపాలు తప్పకుండా ఇవ్వాలని క్లుప్తంగా వివరించారు. ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల గణేశ నవదుర్గ మండలి కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కోరుట్ల :** జిల్లాలోని కోరుట్ల గణేశ నవదుర్గ మండలి ఎన్నికల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నిక్తైనట్లు ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ లు తెలిపారు. అధ్యక్షులుగా కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కటుకం గణేష్ మాట్లాడుతూ తనను రెండవసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల :** మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను సృష్టించి వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రెస్ నోట్ ని జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు నాయకులు ర్యాలీ నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎ. జీవన్ రెడ్డి ఆగస్టు 5న విడుదల చేసిన ఒక ప్రెస్ నోట్ సంబంధించిన వార్త ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హన్స్ ఇండియా న్యూస్ వెబ్ పేజీలో ప్రచురితం కాగా, కొంతమంది దురుద్దేశ పూర్వకంగా వార్తకు సంబంధం లేని వ్యక్తి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఫోటోను జత చేసి, దురుద్దేశపూర్వకంగా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఐ కి వివరించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరువుకు భంగం కలిగేలా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## పసుపు పంట సాగు పై రైతులకు శిక్షణ తరగతులు

**కోరుట్ల :** కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉద్యానశాఖ జగిత్యాల జిల్లా సహకారంతో మల్లాపూర్ మండలం లోని కొత్త దామరాజ్ పల్లి గ్రామం రైతు వేదికలో పసుపు పంట సాగు పద్ధతిలో అధునాతన పద్ధతులను సూచన, సలహాలను రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పసుపు బోర్డ్ చైర్మన్ పల్లా గంగారెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ పసుపు సాగు చేసే పద్ధతిలో యాంత్రికరణ పెంచాలని, పసుపును కొత్త పద్ధతుల ద్వారా వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చని వాటి మీద రైతులు దృష్టి సారించాలన్నారు.

## ఢిల్లీలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీచంద్ రెడ్డిని కలిసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**-సామాన్యుడి అస్త్రం ఆగష్టు 07 తలకొండపల్లి మండల ప్రతినిధి** ఢిల్లీలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఈ సందర్భంగా నాయకులకి వంశీ చందు రెడ్డి స్థానిక ఎన్నికలకి సిద్ధం కావాలని, స్థానిక ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కష్టపడి మన అభ్యర్థులను గెలిపించుకోవాలని, మిగతా పార్టీలను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ నరేష్ ముదిరాజ్, తలకొండపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాలపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చేనేత దినోత్సవం



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :హుజూరాబాద్ మండలం శాలపల్లి గ్రామ పద్మశాలి అధ్యక్షులు వేముల రమేష్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ.....నేతన్నల బతుకులు బాగు పడాలని, చేనేత వస్త్రాలు అందరూ దారించాలని, నేతన్నల కృషి తగ్గి ఫలితం దక్కలని ఆ మార్కండేయ స్వామి కోరుకుంటున్నానని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన శాలిపల్లి పద్మశాలి కమిటీకి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమరి శ్రీనివాస్, జెడాల చిరంజీవి, జెడాల అశోక్, ఆడెపు పోచమల్లు, మహిళా నాయకురాలు బింగి రాణి, కూరపాటి రామచంద్రం, గాజంగి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఆఫీసు ఆవరణ లోని దుకాణాల వేలం

చివరి తేదీ : 11.08.2025

బన్సిలాల్ వెల్లడి



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** షాద్ నగర్ ఆఫీసు ఆవరణ లోని దుకాణాల వేలం చివరి తేదీ : 11.08.2025 షాద్ నగర్ పట్టణం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ అవరణలోని దుకాణ సముదాయం లోని షాపుల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు 11.08.2025 నాటితో ముగియనుంది అని బన్సిలాల్ తెలియజేసినారు. దుకాణాలను అద్దెకి ఇచ్చేంధుకు సీల్డ్ టెండర్ల ద్వారా తేదీ : 12.08.2025 నాడు వేలం నిర్వహించి షాపులను కేటాయిస్తాం అన్నారు. వేలంలో పాల్గొనే వారు ఫరూఖ్ నగర్ పేరు పై రూ . 1000 /- చెల్లించి దరఖాస్తు ఫారని కార్యాలయములో అందించాలి అన్నారు..


## భక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

చేనేత పద్మ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ ఆర్గనైజర్ జడల చిరంజీవి .



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : పద్మశాలి కుల బాంధవుల గ్రామ పెద్ద మనుషులు సమక్షంలో శాలపల్లి గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రమేష్ మరియు కార్యవర్గ సభ్యుల మక్షంలోఅంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమం ఉద్దేశించి చేనేత పద్మ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ ఆర్గనైజర్ జడల చిరంజీవి మాట్లాడుతూ నేతన్న జీవనం విధానం వారికి చేసుకున్న పనికి గిట్టుబాటు ధర లేక చాలీచాలని బతుకుల్లో నేతన్నఆకలి చావులు కొనసాగుతున్నాయి ఇకనైనా మన పద్మశాలి చేనేత బిడ్డలను ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి తాజా మాజీ సర్పంచ్ కోడుగుటిశారద ప్రవీణ్ మరియు సంగెం సత్యనారాయణ. టి ఆర్ పి ఎస్ చిలుక మరి శ్రీనివాస్. పద్మశాలి సంఘం నాయకులుపోతురాజు సంపత్ ఆడేపు పోషములు జడల అశోక్ ,జడల పోచయ్య ఐలయ్య శ్రీధర్ దాశివ, సత్తయ్య,మెరుగు రాజు, నగేష్ కొక్కుల శ్రీనివాస్ రాజేశం మూషం సత్యం మరియు గ్రామ పెద్ద మనుషులు మహిళలు పాల్గొన్నారు.

## బెల్టు షాపుల్లో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు.



**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక :** పలనాడు జిల్లా స్టాఫ్ రిపోర్టర్) పలనాడు జిల్లా, నూజండ్ల మండలం లోని పలు గ్రామాల్లో మద్యం బెల్టు షాపుల్లో ఎక్సైజ్ అధికారులు అకస్మిక తనిఖీలు నిర్వహించారు... మండలంలోని ఐనఓలు, రెడ్డిపాలెం గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న ఇద్దరి ని అరెస్టు చేసినట్లు తెలిపిన సిఐ దేవర శ్రీనివాసరావు, తనిఖీల్లో పొల్గొన్న ఎస్ఐ వినీలా, సిబ్బంది.

# చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గదు

**నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం**
**చేనేత కార్మికులకు హెల్త్ క్యాంపులు**
**కార్మికులందరికీ హెల్త్ కార్డులు బీమా**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ :** చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గేది కాదని, నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నేత కార్మికులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చేనేత కార్మికులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేయిస్తామని అన్నారు. ప్రతి కార్మికునికి ఆరోగ్య కార్డు అందించి సంవత్సరంలో నాలుగు సార్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల రూపాయల ఉచిత వైద్య సహాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో చేనేత మహిళా కార్మికులు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభించే బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి మాత్రలు తీసుకోవాలని అన్నారు. నేత కార్మికులు కోరిన రుణాలు, గురుకులాల్లో వారి పిల్లలకు సీట్లు కేటాయింపు వంటి అంశాలను ప్రభుత్వానికి విన్నవి స్తామని అన్నారు. నేత కార్మికుల్లో అర్హులు ఉంటే కచ్చితంగా ఇందిరమ్మ మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా నుండి చేనేత పురస్కారాలు అందుకున్న పలువురు నేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. చేనేత కార్మిక సంఘాలకు రుణాల మంజూరు చెక్కులు అందజేశారు. కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను కలెక్టర్ సందర్శించి నేత వస్త్రాలను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన సాంప్రదాయ చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు విద్యాసాగర్, పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు వాసాల రమేష్, వివిధ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పద్మశాలి సంఘం నాయకులు, నేత కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి :** చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేనేత కార్మిక సంఘాల నాయకులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇది గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికి మూలస్తంభంగా నిలుస్తోందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. స్వాతంత్ర్య సముపార్జనలో చేనేత రంగం ఒక సాధనంగా నిలిచిందని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చినట్లు పేర్కొన్నారు. 1905వ సంవత్సరం ఆగస్టు 7న స్వదేశీ వస్తువుల బహిష్కరణపై జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాలు బహిష్కరించడంతో పాటు దేశీయ ఉత్పత్తుల వినియోగానికి పిలుపునిచ్చారని, అలా విదేశీ వస్తు బహిష్కరణల కీలకరోజైన ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో మగ్గాలపై బట్టలు నేసే కార్మికులు చాలామంది ఉన్నారని, మహదేవ్ పూర్ మండలంలో దసలి పట్టుతో నేసే బట్టలు విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు వర్కు షెడ్ ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞాపనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. చేనేత రంగంలో విశిష్ట కృషి చేసిన చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పద్మశాలి సంగం అధ్యక్షులుభీమనాధుని సత్యనారాయణ, చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి రిజర్వేషన్లు అమలు చేయాలి

**బీఎస్పీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలి**
**బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్**



**మంథని :** బీసీ ప్రజలను మోసం చేసేందుకే అన్ని పార్టీలు రాజకీయ డ్రామాలు చేసున్నాయని, బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి జనాభా లెక్కల ప్రకారం బిసి రిజెర్వేషన్ అమలు చేసి రాజ్యాంగం 9వ షెడ్యుల్ లో పొందుపరచాలని బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య లుడిమాండ్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం గురువారం మంథనిలో బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం నాయకులు కృషి చేయాలని మండల, సెక్టార్, బూత్ కమిటీలు నిర్మాణం చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ గెలిపించుటకు నాయకులు ,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎన్నికలకు ముందు బిజెపి,కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైతున్న విషయాన్ని బహుజన సమాజానికి తెలియజేయాలని అన్నారు. ఓట్ల కోసం బహుజన సమాజాన్ని మోసం చేయుటకు అగ్రకుల పార్టీలు పోటీ పడుతున్న కుట్రలను ప్రజలకు తెలుపలన్నారు. ఈసమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పూరెల్ల రాజేష్, నియోజకవర్గ కార్యదర్శి మంతెన చందు, రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ జింక ఉదయ్, బీఎస్పీ కమాన్ పూర్ సెక్టర్ అధ్యక్షులు రామ్ షాన్, సీనియర్ నాయకులు ఇరుగురాల సదానందం లు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టోత్తర శతఘటభిషేక మహోత్సవం

## ముగియనున్న శ్రీ ఆది వరహ జయంతి ఉత్సవాలు.

**కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం స్వామివారి అష్టోత్తర శత ఘటాభిషేక మహోత్సవము 108 కలశములతో స్వామివారికి అభిషేకం వేద పండితుల మంచోత్సవాల మధ్య నిర్వహించారు. ఉదయం స్వామి వారి వద్ద సుప్రభాతం నిత్య తిరువారాధన సేవా కాలం నిర్వహించారు అనంతరం నిత్యాభిషేకం గోపూజ కార్యక్రమం కొనసాగించారు. అలాగే చివరి రోజు పూర్ణాహుతి తీర్థ ప్రసాద గోష్టిని నిర్వహించడం జరిగింది. కాగా చివరి రోజు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొందరు భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల సౌకర్యం కమాన్ పూర్ మరియు గోదావరిఖని టూ టౌన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు సింగరేణి సంస్థ సెక్యూరిటీ వారు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ఆలయ ఈవో కాంతరెడ్డి జాగ్రత్తలు తీసుకున్నారు. వేద పండితులు కలకుంట్ల వరప్రసాద్ రామానుజాచార్యులు ఆధ్వర్యంలో కలశ పూజలను నిర్వహించారు. కాగా ఈ వేడుకలకు గాను గోదావరిఖని ఏ సిపి మడత రమేష్, సింగరేణి సంస్థ ఆర్.జి.3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, తోపాటు తెలంగాణ ప్రాంతం నుండి భక్తులు



భారీ సంఖ్యలో హాజరయ్యారు. గురువారంతో గత మూడు రోజులుగా కొనసాగుతున్న స్వామి వారి జయంతి ఉత్సవాలు ముగిస్తాయి.

## సర్కారు బడి సరికొత్తగా..

**సర్కార్ బడుల్లో సకల వసతులు..**
**వసతుల కల్పనపై తల్లిదండ్రులు, విద్యార్థుల హర్షం..**
**ప్రగతి వెల్ఫేర్ సొసైటీతో కుంటబడి స్కూల్ లో మెరుగైన సౌకర్యాలు..**
**మరుగుదొడ్లు హ్యాండ్ వాష్లు ప్రారంభం..**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** కుంటబడి ప్రభుత్వ పాఠశాల లో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది డ్యాగ శంకర్ ప్రభుత్వ పాఠశాలలను మరుకుదొడ్లను హ్యాండ్ వాష్ లను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే సృజనాత్మక విద్యాబోధన విద్యాబోధన జరుగుతుందని భుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి స్వేచ్ఛాయుతంగా గుణాత్మక విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ మురళీకృష్ణ ఎడ్యుకేషన్ మేనేజర్ జగదీష్ కార్తీక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యమ్మ పిటి బాలయ్య తెల్ల వెంట్రుకల ఆంజనేయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణి హెయిర్ వెహికల్స్ నీ మీద వెంటనే తనిఖీ చేయాలి

**సామాన్యుడి అస్రం న్యూస్ గోదావరిఖని టౌన్ ఆగష్టు 7** సింగరేణి లో నడుస్తున్నటువంటి హేర్ వెహికిల్ స్ అధికారులకు నచ్చిన వెహికల్ పెట్టీ సింగరేణి హేర్ వెహికిల్ ఓనర్స్ 16 గంటలు డ్యూటీ కి ఇద్దరు డ్రైవర్లు ఉండాల్సింది ఒక్కరి తో డ్యూటీ చేయించి ఇద్దరి జీతం ఒక్కరికి ఇవ్వడం 24 గంటల బండి కి ముగ్గురు ఉండాల్సిన డ్రైవర్లు ఇద్దరిని పెట్టీ నడిపించడం ఇలా సింగరేణి లో నడుస్తున్నటువంటి హేర్ వెహికిల్. కాంట్రాక్టర్ అధికారులు ఒక్కటై. 24 గంటల బండి అంటే 8 గంటలు చొప్పున ముగ్గురు డ్రైవర్లను పెట్టాలి అలా పెట్టకుండా అధికారికి నచ్చిన వెహికల్ పెట్టీ 24 గంటలు డ్యూటీ నీ 12 గంటల ఒక్కరు 12 గంటల ఒక్కరు చొప్పున చేస్తున్నారు ఆర్డర్ కాపీలో ఉన్నట్టు పెట్టకుండా ఇంకో డ్రైవర్ కి ఉపాధి ఇవ్వకుండా 24 గంటల బండికి ఇద్దరితో డ్యూటీ చేయించడం 16 గంటల బండికి ఇద్దరు ఉండాల్సింది ఒక్కరి తో డ్యూటీ చేయించడం అధి కూడా ఇద్దరికి ఇచ్చే పేమెంట్ ఒక్కరికి ఇచ్చి డ్యూటీ చేయించడం దీనికి మూల కారణము అధికారులు అని చెప్పవచ్చు రేపు డ్రైవర్ కి ఏది అయినా ప్రమాదం సంభవించినప్పుడు పూర్తి బాధ్యత కాంట్రాక్టర్ వహిస్తాడా లేక అధికారి బాధ్యత వహిస్తాడా సింగరేణిలో నడుస్తున్నటువంటి వెహికల్స్ కి సరైన డ్రైవర్లు లేకపోవడం వల్ల ఉన్న డ్రైవర్ల మీద పని భారం పెరగడంతో నిద్రలేక ఎప్పుడైనా ఏదైనా ప్రమాదం సంభవించవచ్చు దీనిపై ట్రాన్స్పోర్ట్ జిఎం వెంటనే స్పందించాలని కోరుతున్నాం.

## పూడిపల్లి పంచాయతీ. అంగులూరు గ్రామంలో.



**దేవీపట్నం మండలం** డ్రైనేజీలు వెళ్లడానికి మార్గం లేక పూడికన నిలవ ఉండిపోవడంతో నీళ్లు వెళ్లడానికి మార్గం లేక నీళ్లు నిలవ ఉండిపోవడం వలన బెడతా ఎక్కువగా ఉందండం వలన దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉందని డెంగ్యూ, మలేరియా, జ్వరాలు వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు బయాందోళన చెందుతున్నారు కావున సంబంధించిన అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో ముందస్తు రక్షాభంధన్ వేడుకలు



**సామాన్యుడి అస్త్రం ధర్మారం న్యూస్** ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున సాయంత్రం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూతి మల్లయ్య మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి చాలా గొప్పదని ప్రతీ పండుగకు ఒక విశిష్టత ఉంటుందని ఈ రక్షాభందన్ పండుగ అన్నా చెల్లెల మధ్య అనురాగానికి ప్రతీక అనీ అన్నారు. ప్రతీ ఒక్కరూ మన సంస్కృతి సంప్రదాయలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పండుగల ప్రాముఖ్యతను ముందు తరాలకు తెలియజేయాలని సూచించారు,రక్షాభందన్ సాక్షిగా ప్రతీ ఒక్కరూ మన భారతీయ సంప్రదాయలను పరిరక్షించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గండ్రాతి శ్రీలత, సిరిపురం సునిల్ చెక్కపెల్లి అరుణశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు

# చిల్ మూడ్‌లో రష్మిక..

## విరుపులతో కుర్రాళ్లను ఆగం చేస్తున్న బ్యూటీ!




వరస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో మంచి ఫేమ్ సంపాదించుకుంటున్న చిన్నది రష్మిక. ఈ అమ్మడు గురించి ఎంత చెప్పినా తక్కువే. వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉండే ఈ ముద్దుగుమ్మ ఏ కాస్త సమయం దొరికినా చాలు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ, తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ సింపుల్ లుక్ లో ఒళ్లు విరుస్తూ దిగిన ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు అందాలు చూస్తే ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అందాల ముద్దుగుమ్మ రష్మిక మందన గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఛలో సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ చిన్నది, ఈ మూవీలో తన నటనతో మంచి ఫేమ్ సంపాదించుకుని, తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. ముఖ్యంగా ఛలో సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని, గీతా గోవిందం సినిమాతో మంచి యూత్‌లో క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడును అవకాశాలు వరించాయి. వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్‌గా మారిపోయింది. ఇక ఈ మధ్య రిలీజైన సికిందర్ ఫ్లాప్ అయినప్పటికీ ఈ అమ్మడు క్రేజ్ మాత్రం ఏ మాత్రం దగ్గలేదు. ప్రస్తుతం ఈ చిన్నది రష్మిక ది గర్ల్‌ఫ్రెండ్, రెయిన్బోది సినిమాల్లో నటిస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తన క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ..కుర్రకారు మనసు దోచేస్తుంది. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ తాజాగా తన సోషల్ మీడియా అకౌంట్‌లో బ్లాక్ అండ వైట్ డ్రెస్‌లో ఉన్న పలు ఫొటోలు షేర్ చేసింది. అందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# మేఘం వర్షించదా.. 'అర్జున్ చక్రవర్తి' నుంచి లవ్ సాంగ్ రిలీజ్

విజయ రామరాజు ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'అర్జున్ చక్రవర్తి' విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాను శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటీవలే రిలీజైన్ టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో 16 మిలియన్ల వ్యూస్ తెచ్చుకుంది. యూట్యూబ్ లో 1.5 మిలియన్ల వ్యూస్ దాటింది. తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' రిలీజ్ చేశారు. విఘ్నేష్ బాస్కరన్ కంపోజ్ చేసిన ఈ పాటకు విక్రాంత్ రుద్ర రాసిన లిరిక్స్ మనసుని హత్తుకునేలా వుంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్ , సుజిత్ శ్రీధర్ పాడారు. ఇక ఈ సినిమాలో హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. అర్జున్ చక్రవర్తి ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# బ్లాక్ డ్రెస్సులో దివ్యభారతి అందాలు అదరహో..



# 2028కి కూడా పుష్ప3 రావడం కష్టమే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, లెక్కల మాస్టారు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం పుష్ప. తొలి పార్ట్ 2021లో రిలీజైంది. ఏ మాత్రం అంచనాలు లేకుండా రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులోని పాటలు, డైలాగులు, యాక్షన్ సీక్వెన్స్ లు పాన్ వరల్డ్ రేంజ్ లో ఫేమస్ కావడంతో పుష్ప2 చిత్రానికి క్రేజ్ పెరిగింది. ఇక ఈ మూవీ గత ఏడాది విడుదలై ఇండియన్ సినిమా బాక్సాఫీస్ రికార్డులు కొల్లగొట్టింది. ఏకంగా రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇక పుష్ప 2 సినిమా ఎండింగ్ లో పుష్ప 3 కూడా ఉంటుందని చిన్న హింట్ ఇచ్చారు మేకర్స్. 2028లో పుష్ప 3 సినిమాను విడుదల చేస్తామని రాబిన్ హుడ్ ప్రమోషన్లలో భాగంగా మైత్రి మూవీస్ నిర్మాత రవిశంకర్ చెప్పుకొచ్చారు. అయితే బన్నీ, సుకుమార్ బిజీ షెడ్యూల్ చూస్తే పుష్ప 3 చిత్రం 2028కి రావడం డౌటే అనిపిస్తుంది. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పూర్తి కావాలంటే ఎలా లేదన్నా రెండేళ్లు పైన పడుతుంది. అట్లీ సినిమా పూర్తయ్యాక బన్నీ.. త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేయనున్నాడు. ఈ చిత్రం చేస్తే పుష్ప 3 అనుకున్న టైమ్‌కి రావడం కష్టం. అట్లీ సినిమానే దాదాపు 2027 దాకా చేసేలా కనిపిస్తుంది. ఇక త్రివిక్రమ్ చిత్రం ఎంత లేదన్న ఏడాదిన్నర సమయం తీసుకుంటుంది. మరి పుష్ప 3 ఎప్పుడు సెట్స్ మీదకు వెళుతుంది, ఎప్పుడు పూర్తై థియేటర్స్‌లోకి వస్తుంది. చూస్తుంటే 2028 లో పుష్ప 3 సాధ్యం కాదు సరికదా అసలు అప్పటికి సెట్స్ మీదకు వెళ్లడం గొప్పే అంటున్నారు. అయితే పుష్ప2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో పుష్ప 3 కోసం అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పుష్ప రాజ్ మేనియాని మరోసారి తెర మీద చూసేందుకు ఫ్యాన్స్ ఉవ్విళ్లూరుతున్నారు. కాని బన్నీ కమిటైన సినిమాలని బట్టి చూస్తుంటే 2028లో పుష్ప3 రావడం కష్టమే అని తెలుస్తుంది. ఇక సుకుమార్ పుష్ప2 తర్వాత ఏ ప్రాజెక్ట్ స్టార్ట్ చేయలేదు. రామ్ చరణ్‌తో తన తదుపరి మూవీ చేయనున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం చరణ్.. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది చేస్తున్నాడు. ఇది పూర్తయ్యాక సుకుమార్– రామ్ చరణ్ కాంబో ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది.

# గ్రామ గ్రామాన ఆదివాసి మీటింగులు నిర్వహించాలి

**ఆగస్టు 1 నుండి 9వ తేదీ వరకు జిల్లాల్లో మండల కేంద్రాల్లో గ్రామ గ్రామాన ఆదివాసి మీటింగులు నిర్వహించాలని**

**(ఎ ఐ టి ఎఫ్) పిలుపునిచ్చింది**

**సామాన్యుడి అస్త్రం, ఆగస్టు, 07 :-** గుండాల మండలం, శెట్టుపల్లి గ్రామపంచాయతి, రేగులగూడెం గ్రామంలో పూనెం శ్రీను అధ్యక్షత వహించగా (ఎ ఐ టి ఎఫ్) జిల్లా నాయకులు ఇర్ప రాజేష్ దొర మాట్లాడుతూ ఆదివాసి గుడాలలో ఉచితంగా విద్య,వైద్యం, అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి, 1/70 పీసా చట్టాన్నీ పకడ్బందీగా అమలు చేయాలి, అటవీ హక్కుల చట్టం 2006 లను పకడ్బందీగా ఆమలు చేయాలనీ వారు అన్నారు, ఎ ఐ టి ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం రోజున రేగులగూడెం గ్రామంలో మూలవాసులైన ఆదివాసీలతో మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చింది, ఆదివాసులు అనే పేరుకు తప్ప అభివృద్ధి చేయడం లో ఐక్యరాజ్య సమితి విఫలమైందని అన్నారు, ఆదివాసులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలుకుతున్న ఈ పాలకవర్గాలు మాత్రం ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు, ఈ దేశానికి మూలవాసులైన ఆదివాసుల సాంప్రదాయాలు, సంస్కృతులు,వేరుగా ఉంటాయి, ఏండ్లతరపడి అడవుల్లో భయంకరమైన కృర మృగాల మధ్యన జీవనం కొనసాగిస్తూ కొండలు కోనలో పోడు వ్యవసాయం చేసుకుంటూ అడవి బిడ్డలుగా జీవిస్తున్న ఆదివాసులను అడవుల నుండి వెల్లగొట్టే కుట్రలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి, ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో 46 రకాలుగా ఖనిజ సంపదలు ఉన్నాయి, ఈ ఖనిజ సంపదను బడ వ్యాపారస్తులకు కార్పొరేట్ శక్తులు అంబానీ కట్టబెట్టడం కోసంమే అడవుల నుండి వెళ్ళగొట్టే కుట్ర చేస్తుంది, అందులో భాగమే ఆదివాసులకు అండగా ఉన్న నాయకులను కేసులు పాలు చేస్తున్నారు, జల్ జంగల్ జమీన్ నినాదంతో (ఎ ఐ టి ఎఫ్)



అనునిత్యం ఆదివాసుల సమస్యలను పరిష్కరించడానికి పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు,
ఈ కార్యక్రమంలో ఆదివాసి యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో నిత్యం జీవితం కనుమరుగయ్యే వరకు ప్రజల కోసం జీవించిన నాయకుడే అయోధ్య

**మణుగూరు, ఆగస్టు 07 సామాన్యుడి అస్త్రం:** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కామ్రేడ్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో మరణించడం సిపిఐ పార్టీకే కాక ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజలకు తీరని లోటు అన్నారు. గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు రామానుజవరం అయోధ్య స్వగృహంలో పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాలవేసి,నివాళు లర్పించి, సంతాపం ప్రకటించి, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ ప్రజలకు అండగా నిలబడిన కామ్రేడ్ అయోధ్య. ప్రజలకు ఏ ఆపద వచ్చినా ముందుగా ప్రజలకు గుర్తుకు వచ్చేది కామ్రేడ్ అయోధ్య తన రాజకీయ ప్రస్థానంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, కమ్యూనిస్టు ఉద్యమానికి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో కమ్యూనిస్టు ఉద్యమానికి నిటారుగా నిలబడిన ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ అయోధ్య. ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీలకు పెద్దన్నగా నిలబడినవాడు కామ్రేడ్ అయోధ్య అన్నారు. ఎవరైనా తనకోసం, తన కుటుంబం కోసం పని చేసి మరణించడం సహజమైనది. జీవితాంతం ప్రజల కోసం పనిచేసి మరణించడం గొప్ప విషయం. జీవితాంతం ప్రజల కోసం పని చేసినవాడు కామ్రేడ్ అయోధ్య. కామ్రేడ్ అయోధ్య రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం అన్నారు. అయోధ్య మరణం ఎంతగానో కలచివేసింది అన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరం కనకయ్య, నెల్లూరి నాగేశ్వరరావు, సత్ర పల్లి సాంబశివరావు, పార్టీ మండల కార్యదర్శి మణుగూరు



మడి నరసింహారావు, దామల్ల వెంకన్న, ఎస్ఎఫ్ఐ అఖిల్, పల్లపు నాగేశ్వరరావు, సమ్మన్న, తదితరులు సంతాపం ప్రకటించారు.

# ప్రాధాన్యతాక్రమంలో...పేదలకు సంక్షేమ పథకాల వర్తింపు

**రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి నిరంతర ప్రక్రియ**

**పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

**రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ 10 లక్షలకు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి**

**సుమారు రూ. 16 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వర్తింపుపై చిత్తశుద్ధితో కృషి**

**- డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి**

ప్రాధాన్యత క్రమంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయనుండగా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా భావించాలని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లో రూ 15,73,500 లక్షల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం కాగా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుండగా, ఇప్పటికే జిల్లాలో రూ 950 కోట్ల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసినట్లు స్పష్టం చేశారు. అలాగే 3967 రేషన్ కార్డులు అందజేయగా, పాత రేషన్ కార్డులలో 11 వేల మంది అర్హులైన వారిని గుర్తించి నమోదు చేసినట్లు చెప్పారు. పదేండ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూసిన పేదలకు న్యాయం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఉన్నత వర్గాలు భుజించే సన్నబియ్యం పేదలకు అందజేస్తుండగా, ఒక లక్షా 85 వేల కిలోల సన్న రేషన్ బియ్యం లబ్ధిదారులకు చేరిందని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు జిల్లాకు 12 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించగా, ఇప్పటికే 8 వేల ఇండ్ల పనులు చేపట్టి రూ లక్ష చొప్పున బిల్లులు పొందుతున్నట్లు చెప్పారు. అంతేగాకుండా రెండు లక్షల గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందజేస్తుండగా, గృహలక్ష్మి పథకం కింద 41 వేల మందికి రూ 22 కోట్ల సబ్సిడీతో రూ 500కే వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ఏకకాలంలో రూ 2 లక్షల పంట రుణమాఫీ చేయగా, 32 లక్షల మంది రైతులకు రూ 3055 కోట్లు రైతు



భరోసా కింద ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తుండగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెప్పారు. గజ్వేల్ అభివృద్ధికి అడిగిన అన్ని నిధులు కేటాయిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, కొండపోచమ్మ టెంపుల్ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సుఖేంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంజి యాదవ్, కొండల్ రెడ్డి, శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శివులు, అజ్గర్, దాత్తర్ పల్లి లక్ష్మణ్, కన్న యాదవ్, దప్పు గణేష్, దాయాల యాదగిరి, సురేష్, చెప్పాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లి జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న మహా ధర్నాలో పాల్గొన్న దేశిని కోటి .

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి**

**హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :**

**కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులూ దేశిని కోటి , దొంత రమేష్**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, బీసీలకు (వెనుకబడిన తరగతులు) 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న మహా ధర్నాలో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి రావడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో బీసీలకున 42% రిజర్వేషన్లు రాజకీయపరంగా స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఉద్యోగ పరంగా విద్యార్థులకు సీట్ల పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్ గాంధీ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్లో అసెంబ్లీలో తీర్మానించి రాష్ట్ర గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రం పంపించిన



ప్రతిపాదనలను ఇటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడం వలన ఈరోజు ఢిల్లీలో జంతర్ మంతర్ ఘాటు వద్ద తెలంగాణ బీసీ నేతలందరూ కలిసి ఢిల్లీలో జంతర్ మంతర్ ఘాటు వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. బీసీల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు వివిధ హోదాలో ఉండే నాయకులందరికీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు బీసీల పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో




తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన కేంద్రం ఏటువంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తుందని బిజెపి నాయకులకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరడం జరిగింది. రాజకీయపరంగా స్థానిక సంస్థ ఎలక్షన్లలో జడ్పీ చైర్మన్లుగా జడ్పిటిసిలుగా ఎంపీపీలుగా మున్సిపల్ చైర్మన్ లుగా సర్పంచులుగా ఎంపిటిసిలుగా వార్డ్ నెంబర్లు గా రాజకీయపరంగా బీసీలకు చాలామందికి అవకాశాలు వస్తాయని బీసీ ఉద్యోగులపరంగా విద్యార్థులకు సీట్ల పరంగా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశిని కోటి .దొంత రమేష్. నేరెళ్ల మహేందర్. బాల్సాని రమేష్ . తడక శ్రీకాంత్ ఆవుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ,ఆగస్టు 07 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక




లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు సన్మానం లైన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో చేనేత కళాకారులకు సన్మానం లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు సన్మానం లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి అధ్యక్షతన స్థానిక వీవేర్స్ కాలనీ జనగామ నందు చేనేత కళాకారులకు సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి పూర్వ రీజన్ చైర్మన్ లయన్ ఏనుగు నర్సిరెడ్డి మాట్లాడుతూ దేశ సంస్కృతిలో అంతర్భాగమైన చేనేతలు హస్తకల్ల జీవన సౌందర్యానికి ప్రతీకలని వీటిని ప్రోత్సహించి కళాకారులకు చేయూతనివ్వాలని అన్నారు ఇట్టి కార్యక్రమం కార్యక్రమము లో సన్మానం పొందిన మాచర్ల యాదగిరి,కాల్వ భూపతి, ఆడెపు సునీత గారలకు పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్ బొంతపల్లి నాగరాజు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి దాసరి సుమన్ స్థానికులు బొల్లం రాజు, భీమనాదం హరీష్, బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ నేతన్నలను సన్మానించిన రామకోటి సంస్థ

**సేవలను కొనియాడిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజులి**

**చేతులతో ఎన్నో అద్భుతాలను సృష్టించే అతనే నేతన్నలి**

**చేనేత వస్త్రాలు భారతీయ సాంప్రదాయ కళకు ప్రతిబింబాలులి**

**చేనేత వస్త్రాలను ధరించి నేతన్న జీవితాల్లో వెలుగు నింపుదాంలి**

**మన అస్థిత్వానికి అసలైన గుర్తింపునిచ్చేదే చేనేత**



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం నాడు సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో నేత నేస్తున్న 10 మంది చేనేత నేతన్నలను మార్కండేయ స్వామి దేవాలయంలో శాలువా కప్పి జ్ఞాపిక అందజేసిన ఘనంగా సన్మానించించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతులతో ఎన్నో అద్భుతాలను తనదైన శైలిలో సృష్టించే వారే చేనేత నేతన్నలె అన్నారు. నిండైనా భారతీయతకు నిజమైన అందాన్నిచ్చే చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించి నేతన్నలకు అండగా ఉండాలన్నారు. చేనేత రంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం పునరంకితమవుదాం అన్నారు. మన అస్థిత్వానికి అసలైన గుర్తింపునిచ్చే చేనేత వస్త్రాలను అందరూ ధరించాలన్నారు. చేనేత రంగ పరిరక్షణ కోసం నేతన్నకు ప్రభుత్వం కృషి చేసి అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. రామకోటి సన్మానం పొందిన నేతన్నలు: వీరబత్తిని ఉప్పలయ్య, గుజ్జ సిద్ధిరాములు, హనుమాండ్ల మల్లయ్య, సిరిసిల్ల యాదగిరి, గుజ్జ కనకయ్య, కొంక బాలరాజ్, వీరబత్తిని కుమార్, కోట కిష్టయ్య, దేవసాని పోచయ్య, తలకొక్కుల సత్యనారాయణ, దేవసాని నరేందర్.

## జమ్మికుంటలో భూ కబ్జాదారుల నుండి ప్రాణభయం

**. బాధితుడు సురేష్**

**నా సమస్య పరిష్కరించకుంటే ఆత్మహత్యే శరణ్యం..**

**కబ్జాదారులకే పోలీసుల అండదండలు..**




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్న పల్లెకు చెందిన పురేళ్ల సురేష్ అనే యువకుడు తన కుటుంబానికి భూ కబ్జాదారుల నుండి ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. తన భూమికి అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ ఇంటి నిర్మాణం అడ్డు కుంటున్నారని ఆరోపించాడు. దీని వెనుక స్థానిక రాజకీయ నాయకులు, పోలీసుల అండ ఉందని సురేష్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఆయన హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ2012లో తన తండ్రి పురేళ్ల భద్రయ్య, పెదనాన్న పురేళ్ల రాజయ్య వద్ద మూడు గుంటల భూమిని కొనుగోలు చేశారని సురేష్ తెలిపాడు. ఈ భూమికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, నాలా కన్వర్షన్, మున్సిపల్ పర్మిషన్, రెవెన్యూ పత్రాలు అన్నీ తమ పేరుపై ఉన్నాయని చెప్పాడు. అయినప్పటికీ, కౌటం ప్రమీల, పార్వతి సుమన్ అనే వ్యక్తులు ఇంటి నిర్మాణం చేయకుండా అడ్డుకుంటున్నారని, దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించాడు.ఈ విషయమై జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్‌కి నాలుగు సార్లు ఫిర్యాదు చేసినా, అది సివిల్ తగాదా అని చెప్పి తన దరఖాస్తును పట్టించుకోవడం లేదని సురేష్ వాపోయాడు. సీపీకి ఫిర్యాదు చేసినా, సీఐ తప్పుదోవ పట్టించి తనపైనే కేసు నమోదు చేయించేలా తమ వ్యతిరేకులను పురమాయిస్తున్నాడని ఆరోపించాడు. దీంతో సురేష్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌ను ఆశ్రయించగా, సీఐపై విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపాడు.అధికారులు, పోలీసులు తన భూమిలో ఇల్లు నిర్మించుకోవడానికి సహకరించాలని సురేష్ కోరాడు. తనకు, తన కుటుంబానికి న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమని హెచ్చరించాడు.